శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వైభవంగా శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ధ్వజారోహణం





**బుచ్చి మే 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ గ్రామంలో శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా గ గురువారం ధ్వజారోహణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు అర్చకులు ద్వజ పతాన్ని ఎగురవేశారు,కామాక్షితాయి ద్వజస్తంభం వద్ద ధ్వజపతం పైన సింహవానం,అమ్మవారి బొమ్మలని ఉంచి ధ్వజాన్ని ఎగు రవేశారు.అలాగే స్వామి వారి ధ్వజస్తంభం వద్ద ధ్వజపతంపైన నందిశ్వరుడు,పరమేశ్వరుడు,అమ్మవార్లను ఉంచి ధ్వజపతాలను ఎగురవేసి ముక్కోటి దేవతలను ఆహ్వానించారు.ధ్వజారోహణంకి ముందు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు ఒక్కొక్కదేవతను ఒక్కొక్క రాగంతో ఆహ్వానించారు.ధ్వజారోహణం అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున కొడిముద్దలు పంపిణి చేశారు.సంతానం లేని దంపతులు,వివాహం కానివారు,అనారోగ్యవంతులు కొడిముద్దలకోసం పోటిపడ్డారు.ఆలయ ప్రధానార్చకులు గంగా ప్రసాద్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పాటూరు వాస్తవ్యులు వుక్యం శివకుమార్ కుటుంబసభ్యులు వ్యవహారించారు. కార్యక్రమంలో ఆలయ కమీటి చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు,దేవస్థానం ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాలక మండలి సభ్యులు తిరువాయి పాటి నందకుమార్,గుమ్మా రఘురామయ్య,గుంటూరు కామేశ్వరీ,ముంగర శివకుమార్,శ్రీశైలం శశిశేఖర్‌శర్మ ,భక్తులందరికి కొడిముద్దలు అందాలన్న సంకల్పంతో కొడిముద్దలు దేవస్థానంలో పంపిణి చేయించారు.భక్తులు పెద్ద ఎత్తున ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని,స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.తిరుచాఉత్సవానికి

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**కావలి మే 11 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం కావలిలో పర్యటిస్తున్న సందర్భంగా కావలి పట్టణంలోని హెలిపాడ్, బహిరంగ సభావేదిక ప్రదేశాన్ని ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ హరినారాయణన్, కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలసీల రఘురామ్‌లు పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు అందచేశారు. సిట్టింగ్ ఏర్పాట్లు, విఐపి గ్యాలరీలు, పార్కింగ్, భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ హిమవతి, నుడా వైస్‌ఛైర్మన్ టి.బాపిరెడ్డి, కావలి ఆర్డీఓ శీనానాయక్, ఆర్‌అండ్‌బి ఎస్సీ గంగాధర్, డిపిఓ సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం



వింజమూరు,మే11ప్రభాతవార్త: వింజమూరులోని తిరుమలానగర్‌లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో 10వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు . ఆలయంలో గోవిందనామస్మరణలతో మారుమ్రోగాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి సాక్షాత్తు శ్రీ మహావిష్ణురూపంలో ఇలా వైకుంఠం నుండి భువికి దిగివచ్చినట్లుగా స్వామివారిని సుగంధభరితమైన పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. ఆలయ ప్రధానార్చకులు తిరుమలాచార్యులు, సహఅర్చకులు కుమారాచార్యుల ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి ఇత్యాధిక పూజలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. సుగంధపరిమళ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి దేవదేవేరులను వివాహవేదికపై ఆశీనులను చేశారు. ఉభయకర్తలు భక్తిశ్రద్ధలతో సమకూర్చిన సామాగ్రితోపాటు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ పట్టు వస్త్రాలతో స్వామి, అమ్మవార్లను అలంకరించారు.



వేదికపై ఉభయదాతలు కళ్యాణకర్తలుగా వ్యవహరిస్తూ స్వామివారి పాదాల ముంగిట ఆశీనులయ్యారు. ఆలయ అర్చకులు కంకరణ ధారణ చేయించారు. కమనీయంగా జరిగిన కళ్యాణాన్ని భక్తులు తరించిపోయేలా జరిపించారు. మంగళధారణ ప్రక్రియకు ముందుగా మంగళసూత్రాన్ని భక్తులకు చూపించి ముత్యాల తలంబ్రాలతో మాంగల్యధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణఘట్టాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో , హిందూసాంప్రదాయబద్ధంగా అర్చకులు జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించి పునీతులయ్యారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాలను ఆలయ ధర్మకర్త కాసారాఘవరెడ్డి, ఆయన తనయులు , నిర్వాహకులు కాసా రఘునాథరెడ్డి, కాసా రవీంద్రరెడ్డి దంపతులు స్వయంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలను పర్యవేక్షించారు.

## అక్రమంగా తరలిస్తున్న తెల్లరాయిపై తనీఖీలు

**కలువాయి మే 11 ప్రభాతవార్త** మండలంలోని కేశమనేనిపల్లి, తిరుమలపాడులోని అటవీ ప్రాంతాలలో తెల్లరాయి అక్రమంగా తరలిస్తున్నారని సమాచారంతో అటవీశాఖ ప్రత్యేక స్క్వాడ్ ఆయా ప్రాంతాలలో తనీఖీలు నిర్వహించారు.ఈ సమాచారం తెలుసుకున్న అక్రమంగా తెల్లరాయి తరలిస్తున్న అక్రమార్కులు పరారైనట్లు సమాచారం. ఆయా ప్రాంతాలలో విచ్చలవిడిగా తెల్లరాయి తరలుతుందని ఆప్రాంతవాసులు చెబుతున్నారు.

## నవరత్నాలు-పేదలందిరికి ఇళ్లుపై అవగాహన

**వలేటివారిపాలెం మే 11 ప్రభాతవార్త** నవరత్నాలు పేదలందరికి ఇళ్లు అనే కార్యక్రమంలో బాగంగా జగనన్నకాలనీల నిర్మాణంపై బుధగురువారాలలో హౌసింగు శాఖ ఆధ్వర్యంలో అవగాహనసదస్సులు నిర్వహిస్తున్నారు.చుండిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు నిర్మాణానికే దిక్కులేకుండా పోయిందన్నారు. జగనన్న హయాంలో ఇళ్లకు బదులు ఊళ్లే నిర్మిస్తున్నట్లు తెలిపారు. అంకభూపాలపురంలో జరిగిన సమావేశంలో కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ గ్రామంలోని జగనన్న కాలనీలో 51మందికి ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా కాకర్లపాలెంలో 21మందికి మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫీక్ అహ్మద్,ఎంపీటీసీ యానాదయ్య హౌసింగు ఇన్స్‌పెక్టర్ సుబ్రహ్మణ్యం సచివాలయ సిబ్బంది,వాలంటీర్లుపాల్గొన్నారు.

# అన్ని వర్గాలు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వెంకటాచలం మే 11 ప్రభాతవార్త అన్ని వర్గాలు సంక్షేమమే గురించి అలోచన చేస్తున్న వైయస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలు అదృష్టమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.మండల పరిదిలో అనికేపల్లి గ్రామంలో గడప గడప మన ప్రభుత్వ కార్యక్రములో మంత్రి కాకాణి పాల్గొన్నారు. ప్రదీప్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రామస్తులు మంత్రి కాకాణికి మంగళ హారతితో ఘనంగా స్వాగతం పలి కారు .మంత్రి కాకాణి మాట్లడుతూ సాంకేతి కారణంగా ఉన్న సమస్యలను గుర్తించి సత్వరం పరిష్క రించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాని ప్రవేశ పెట్టడం జరిందని,రాష్ట్ర చరిత్రలో ఇలాంటి కార్యక్రము చేపట్టడం అబీనందనీయయన్నారు .ప్రజలు సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ప్రజలకు అవకాశము కల్పించడం జరిగిందన్నారు.చరిత్రలో ఇలాంటి వినూత్నమైన కార్యక్రము ఎవ్వరు చేపట్ట లేదన్నారు.చుక్కలు భూములు సమస్యలను పరిష్కరించేందుకు సిఎం నేడు కావలిలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంతో ప్రజలు అనందము వ్యక్తుం చేస్తున్నారు.సూమారు 12,13, కోట్లు రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రములు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.ఈకార్యక్రములో ఎంపీడీవో సుస్మిత,తహశీల్దార్ కృష్ణ, మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిఎం పర్యటన భద్రతకు 17వందలమంది పోలీసులు !





**కావలి మే11 ప్రబాతవార్త** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కావలి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై ఐజి, ఎస్పీలు కాకుండా 17వందల మంది పోలీసు అధికారులు, సిబ్బంది పహారా కాస్తున్నారు. పోలీసుల బూట్లచప్పుళ్ల పహారా మధ్య కావలి హోరెత్తింది. సిఎం పర్యటన భద్రతకు ముగ్గురు అడిషనల్ ఎస్పీలు, 20 మంది డీఎస్పీలు, 40మంది సిఐలు, 100 మంది ఎస్ఐలు, 700 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, ఏఆర్, స్పెషల్‌ఫోర్స్, నిఘాస్క్వాడ్ తదితరులతో కలిపి 17వందల మంది కావలిలో దిగిపోయారు. కావలిలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ పోలీసు బలగాల మధ్య సిఎం పర్యటన తీవ్ర చర్చనీయాంశమైంది. కావలి పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర పాఠశాల క్రీడామైదానం నుంచి ఉదయగిరిరోడ్డులోని మున్సిపల్ మినీస్టేడియం సభాస్థలి వరకు రోడ్లకు ఇరువైపులా బారికేడ్లు నిర్మించారు. పోలీసుల అత్యంత నిఘా నేత్రాల మధ్య సిఎం పర్యటన జరుగుతుంది. నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి సిఎం పర్యటన బందోబస్తు చర్యలు ప్రతిష్ఠాకరంగా తీసుకున్నారు. 3 రోజులుగా కావలికి రావడం పోలీసులకు పటిష్ఠమైన ఆదేశాలు జారీచేయడంలో నిమగ్నమయ్యారు. సిఎం పర్యటనలో ఎటువంటి లోపాలు జరగకుండా ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. పోలీసులకు ఎప్పటికప్పుడు సూచనలతో ఆదేశాలు అందచేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లను పటిష్ఠంగా చేపట్టారు.

# శ్రీలంక పాకిస్ధాన్‌లను తలపిస్తున్న ఏపి



**నెల్లూరు మే 11, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ ప్రభుత్వం, జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ రాష్ట్ర మరో శ్రీలంక, పాకిస్ధాన్‌లలో ఉన్న దుర్భర పరిస్ధితులను తలపిస్తోందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తాడు. గురువారం నగరంలోని ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో జీతాల కోసం నిరసన చేపట్టిన లస్కర్లకు సోమిరెడ్డి సంఘీభావం తెలిపారు. రైతుల సాగునీటి పారుదలను పర్యవేక్షిస్తూ రేయింబవళ్ళు శ్రమించే లస్కర్లకు రెండేళ్ళుగా వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమని, వ్యవసాయశాఖామంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డికి దమ్ముంటే వారి జీతాలను వెంటనే ఇప్పించాలని చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా 347మంది లస్కర్లు ఉండాల్సి ఉండగా 40మంది రెగ్యులర్ ఉద్యోగులుగా సేవలందిస్తున్నారన్నారు. 223మంది కాంట్రాక్టు విధానంలో నెలకు రూ. 10వేల 500ల జీతంతో పనిచేస్తున్నారన్నారు. రెండు ఏళ్ళుగా జీతాలు చెల్లించకపోతే ఆ లస్కర్ల కుటుంబాలు బ్రతుకు జీవనమెట్టాని ఆయన ప్రశ్నించారు. జీతాలు ఇప్పించిమని కోరితే కాకాణి వారిని విసుక్కోవడం ఏమిటని, చిరుద్యోగుల కష్టాలు ఆయనకి పట్టావాని అన్నాడు. కాకాణినీ అడ్డగోలు సంపాదన గురించి నేను మాట్లాడడం లేదు, రూ. 3లక్షలు జీతం పొందే కాకాణి, 22నెలలకు సంబంధించి జీతమిస్తే రూ.2.30లక్షల అవుతుందని ఆయనకి మానవత్వం ఉంటే జీతాన్ని లస్కర్లకి అందించవచ్చుకదాన్నారు. గతంలో వారి వేతనం రూ.6వేలు ఉంటే టీడీపీ రూ.10వేల 500లు చేసిందన్నారు. కిందిస్ధాయి ఉద్యోగులకు జీతాలు రాకపోతే నెలనెలా లక్షల వేతనాలతోపాటు అదనపు మొత్తాలు పొందే ఎస్ఈ, ఈఈ, డిఈలు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రోజుకు రూ.300 లెక్కన కూలీ కూడా చెల్లించకపోతున్నారని చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. నెల వేతనాలకి కూడా అప్పు చేస్తున్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. పోలీసులకు సెలవులు ఇవ్వరని, వాటిని ప్రభుత్వానికి సరెండర్ చేస్తే వచ్చే డబ్బులను సైతం నాలుగేళ్ళపాటు చెల్లించలేదంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తోందో అర్ధం కావడం లేదన్నారు. ఉద్యోగులకు జీతాలు చెల్లించకుండా వైసీపీ నాయకులకు ఒకే బిల్లును పలుమార్లు చూపిస్తున్న బిల్లులను చెల్లిస్తారని మండిపడ్డారు. లస్కర్లకు జీతాలు ఇప్పించలేని గోవర్ధన్‌రెడ్డి సిగ్గుతో తలదించుకోవాలన్నారు. చిరుద్యోగులకు జీతాలు ఇవ్వలేని కాకాణి వ్యవసాయశాఖలో గత ప్రభుత్వంలో పలు పధకాలకు సంబంధించి అప్పులున్నాయనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మీ ప్రభుత్వం బిషాణా ఎత్తేస్తే ఆ బకాయిలను చెల్లించాల్సిన బాధ్యత రానున్న టీడీపీపై ఉందని ఆయన గుర్తుచేశారు. వ్యవసాయశాఖకు ఎంత ఖర్చు చేశారో ఇప్పటికైనా శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్బీఐను కూడా మోసగించి కార్పొరేషన్ల పేరుతో అక్రమంగా రుణాలు తెచ్చి, ఆ లెక్కలు బయటపెట్టలేని పరిస్థితిలో జగన్ ఉన్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, బొమ్మి.సురేంద్ర, రావూరి.రాధాకృష్ణమనాయుడు, సన్నారెడ్డి. సురేష్‌రెడ్డి, గుమ్మడి.రాజాయాదవ్, సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, ఐటియు టౌన్ కార్యదర్శి నాగేశ్వరరావు, అఖిలపక్షరైతు సంఘం జిల్లా కన్వీనర్ గంగపట్నం.రమణయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ వెంగయ్య, షాజహాన్, కాంగ్రెస్ రైతు సంఘం నాయకుడు వేటూరి.శ్రీనివాసులురెడ్డి, ఏఐటివిసి మున్నా, గోపాల్‌నాయుడు, మామిడాల.మధు, కోవూరు.మధు, సుందరరామిరెడ్డి, జన్ని .రమణయ్య, రఘుబాబు, కోడూరు.భాస్కర్‌రెడ్డి, మన్నెం.పెంచలనాయుడు, రమేష్‌నాయుడు తదతరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి



**కావలి మే11 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలిలోని సిఎం బహిరంగ వేదిక వద్ద గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్టాడారు. రైతులు, ప్రజలు ఎన్నోఏళ్లుగా చుక్కల భూముల సమస్యలతో చిక్కుకుని తల్లడిల్లిపోతున్నారన్నారు. పెళ్లి చేయాలన్నా, ఇల్లు అమ్మాలన్నా, చదువుకు, వైద్యానికి తాకట్టు పెట్టాలన్నా వీలులేకుండా చుక్కలభూమి సమస్య వేధించిందన్నారు. ఇటువంటి దయనీయ పరిస్థితులలో చుక్కల భూముల బాధితుల బాధల్ని సిఎం జగనన్న దృష్టికి తీసుకెళ్లారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం చేసిన పాపమే ఇదన్నారు. ఈ తరుణంలో రైతులను, ప్రజలను ఆదుకోవాలన్న సంకల్పంతో చుక్కల భూముల సమస్యలను పరిష్కరించేందుకు జగనన్న నేడు కావలికి రావడం చారిత్రాత్మకమైన విషయమన్నారు. నేటితో చుక్కల భూముల సమస్యను జగనన్న తీర్చి పూర్తిస్థాయి హక్కులను కల్పింస్తుందన్నారు. జగనన్న కావలికి రావడం మనందరి అదృష్టమన్నారు. జగనన్నను చూసి ఆశీర్వదించాలన్న తపనతో వస్తున్న వేలాది మంది రైతులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డిలు ఎంతో సమన్వయంతో జగనన్న సభాఏర్పాట్లను చేశారన్నారు. వారిద్దరూ ఈ జిల్లాకు రావడం ఎంతో అదృష్టమన్నారు. దాదాపు 60వేలమంది పైచిలుకు వస్తున్న వారికి అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. జగనన్నను మంచి మనసుతో దీవించాలన్నారు. ఈ సమావేశంలో వైసిపి నేతలు పాల్గొన్నారు.

## వైభవంగా కుంభాభిషేకం

చేజర్ల ,మే11ప్రభాతవార్త: చేజర్ల మండలం మడపల్లిలో కోదండరామాలయ కుంభాభిషేకం, ధ్వజస్థంభ ప్రతిష్టాపనా కార్యక్రమాలను గురువారం నుండి ప్రారంభమయ్యాయి. గ్రామంలోని కోదండ రామాలయానికి ధ్వజస్థంభం లేకపోవడంతో ఈనెల 14న ధ్వజస్థంభ ప్రతిష్టాపన ఏర్పాటుకు సన్నాహాలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం నుంచి పూజాదికార్యక్రమాలు ప్రారంభించారు. గురువారం సాయంత్రం విగ్నేశ్వరపూజ, పుణ్యాహావాచనము, అఖండదీపారాధన, దీక్షా స్వీకరణముతో సర్వతోభద్రమండలి పూజలు , భూమి పూజ , అంకురారోహణం, తీర్థప్రసాద వినియోగంతో పూజాది కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. నాలుగురోజుల పాటు గ్రామంలో హోమాలు, పూజలు నిర్వహిస్తారని గ్రామస్తులు పేర్కొన్నారు.



## రామసాగరంలో వైద్యసలహాశిబిరం



**సైదాపురం మే 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామసాగరం సచివాలయంలో గ్రామ సర్పంచ్ ముత్తుకూరు వెంకటరత్నమ్మ ఆద్వర్యంలో నారాయణ హాస్పటల్ వారు నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా గురువారం వైద్యసలహాశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఎస్ చంద్రబాబు, ఎం మౌనిక, ఆర్ ఉషాకిరణ్‌లు సుమారు వందమంది రోగులకు సాధారణ వ్యాధులు, శస్త్ర చికిత్స ఎముకలు, కీళ్ళ వాధ్యులు, కంటివైద్యంపై సలహాలు అందించి పరీక్షలు నిర్వహించారు. పై వ్యాదులతో బాధపడే వారికి నెల్లూరు నారాయణ హాస్పటల్ వారు ఉచిత వాహనం ద్వారా హాస్పటల్‌కి తీసుకొని వెళ్లి వారిని అడ్మిట్ చేసుకొని అవసరమైన వైద్యపరీక్షలు, డాక్టర్ ఫీజులు, బెడ్ చార్జీలు, ఆపరేషన్ చార్జీలు, మందులు రోగికి బోజనం ఉచితంగా అందించనున్నట్లు వైద్యులు తెలిపారు. అందరికి ఆరోగ్యం అదే నారాయణ ధ్యేయమని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి సభ్యులు, చలపాటి నాగరాజు, ఆరికట్ల రాజశేకర్‌నాయుడు, నంబూరి నాగరాజునాయుడు, కనుపూరు పార్ధయ్య, రాయపనేని రాజానాయుడు, ఆర్గనైజర్స్ కేశవ్, నందకిషోర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## ప్రమాదభరితంగా జొన్నవాడ ఆర్‌అండ్‌బి రోడ్డు



**బుచ్చి మే 11 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాలెం జొన్నవాడ ఆర్‌అండ్‌బి రోడ్డు ప్రమాదభరితంగా తయారైంది. పెనుబల్లి నుండి జొన్నవాడ వరకు వున్న రోడ్డు గుంటలమయమై ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుతం బ్రహ్మోత్స వాలు ప్రారంభమైయ్యాయి. నిత్యం భక్తులు ఆలయానికి ద్విచక్రవాహనాలపైన వస్తునా న్నరు. రాత్రి ఏసమాయలలో ఏమాత్రం ఆదమరిచినా ప్రమాదం జరగకమానదు. గత మూడు రోజుల క్రితం జరిగిన బ్రహ్మోత్సవాల కో ఆర్డినేషన్ మీటింగ్‌లో కూడా ఆర్‌అండ్‌భి అధికారులు రోడ్డు వెంటనే మరమ్మత్తులు చేయిస్తామని చెప్పారు. కాని ఆదిశగా అడుగులు వేయలేదు. ఆర్‌అండ్‌భి అధికారులు స్పందించి వెంటనే ఆర్‌అండ్‌భి రోడ్డు గుంటలు పూడ్పించి మరమ్మత్తులు చేయించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## స్వాతంత్ర ఉద్యమంలో విజ్ఞాన శాస్త్రం పుస్తక ఆవిష్కరణ



**బుచ్చి మే 11 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో ఇంగ్లీషు మీడియం స్కూల్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు జాతీయ శాస్త్ర సాంకేతిక దినోత్సవం సందర్భంగా విద్యార్ధులకు మన దేశ శాస్త్రవేత్తలు స్వాతంత్ర ఉద్యమం జరుగుతున్న సందర్భంలో అనేక అంశాలను కనిపెట్టి ప్రపంచానికి అందించారు. స్వదేశం ఉద్యమంలో అనేకమంది నాయకులు విదేశి వస్తువులను దహనం చేయడం బహిష్కరించడం సందర్భంలో బెంగాల్ కెమికల్ ప్యాక్టరీ స్ధాపించి ప్రపుల్లా చంద్రరే స్వదేశి వస్తువులను కనిపెట్టారు. మహానుభావులు అందురు ఈ పుస్తకం విద్యార్ధులకు పరిచయడం చేయడమే అని ఆవిష్కరణ సభలో విజ్ఞాన భారతి రాష్ట్ర కార్యదర్శి పూడి ప్రసాదు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో అపస్మా జిల్లా అద్యక్షులు నేలనూతల శ్రీదర్, మల్లేశ్వర్‌రెడ్డి, మస్తాన్‌సాహెబ్, గండికోట సుధీర్, రాయపూడి శరత్‌బాబు, విజ్ఞాన బారతి జిల్లా కార్యదర్శి ప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గోన్నారు.

## యూకేలో భారత సంసతి కౌన్సిలర్‌గా ఎంపికవ్వడం అభినందనీయం



**నెల్లూరుమే11 ప్రభాతవార్త-విద్య:** యునైటెడ కింగ్‌డమ్(యూకే)లోని లండన్ చేమ్స్‌పోర్డ్ నగరంలో జరిగిన కౌన్సిలర్ ఎన్నికల్లో భారత సంతతికి చెందిన పప్పా వెట్రి ఎంపిక కావటం అభినందనీయమని నగరానికి చెందిన ప్రముఖ ఐటి నిపుణుడు తలుపూరు శ్రీనివాస్ ప్రభు పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతు భారత సంతికి చెందిన పప్పావెట్రి యూకేలో అధికారంలోకి రావటం భారతీయులకు గర్వకారణమన్నారు. పప్పా తండ్రి, పప్పా సుబ్రహ్మణ్నియన్ సైతం తమిళనాడు రాజకీయాలో ఉంటూ అనేక ప్రజాదరణ, సేవా కార్యక్రమాలు చేయటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రులు సైతం ఆయనను సొంత మనిషిగా భావించేవారన్నారు. తండ్రి బాటలో పప్పా వెట్రి కూడా యూకేలో రాజకీయంగా ఎదగడం గర్వకారణన్నారు. అనంతరం గురువారం ప్రభు, ఆయన మిత్రులు శ్రీకర్, ప్రభు, శ్రీనివాస్, వినాయకమ్ లు యూకేలోని పప్పా నివాసంలో కలిసి అభినందించారు. శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు.

## లోకోస్ యాప్‌పై అవగాహనా సదస్సు



**వింజమూరు, మే11ప్రభాతవార్త:** వింజమూరులోని వైఎస్ఆర్ క్రాంతిపథం కార్యాలయంలో గురువారం లోకోస్ యాప్‌పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసదస్సుకు ముఖ్య అతిథిగా ఎల్‌సిసి సురేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మహిళా సంఘాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలతోపాటు సభ్యుల వ్యక్తిగత సమాచారం ఒకే విధానంలో సంయుక్తపరిచేలా ఉండాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం లోకోస్ యాప్‌కు సంబంధించి సమగ్ర శిక్షణ ఇస్తారన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సభ్యులుగా ఉన్న సంఘాలు తరచూ సమావేశాలు ఏర్పాటు చేసి తద్వారా వారి జీవన ప్రమాణాల ఆధారంగా ఆర్థికసమాచారాన్ని సేకరించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శాలిన్‌రోజ్, స్త్రీనిధి అధ్యక్షురాలు ఎస్తేరమ్మ, సిసిలు, విఒఎలు, బుక్‌కీపర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

**రాపూరు, మే11ప్రభాతవార్త:** వేసవి శిక్షణా తరగతులను విద్యారుర్ధులు సద్వినియోగం చేసుకోవాలని రాపూరు గ్రంధాలయ అధికారిణిధనమ్మ కోరారు. వేసవి శిక్షణా కార్యక్రమంలో బాగంగా గురువారం పలువురు విద్యార్ధులు గ్రంధాలయానికి రాగా వారికి పుస్తకపఠనం ద్వారా చేకూరే లాభాలను వివరించారు. ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా పుస్తక పఠనం అలవాటు చేసుకోవడంద్వారా ప్రపంచ జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి వేసవి శిక్షణా శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సహాయకుడు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలి



**వింజమూరు, మే11ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకంలో భాగంగా ఉపాదిహామీ సిబ్బంది మండలానికి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఎపిడి ఆర్.గాయత్రీదేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాదిహామీ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో 9543జాబ్‌కార్డులున్నాయని వారందరికీ 100రోజులు పని కల్పించేలా సిబ్బంది పనిచేయాలన్నారు. ఏప్రిల్ నెల నుండి కూలీలకు 250నుండి 272రూపాయలు కూలి వచ్చేలా పనిచేయించాలన్నారు. వింజమూరులో కూలీలు ఎక్కువగా ఉన్నందున నిర్దేశించిన కూలీలను పెంచుకొని పనులు చేయించాలన్నారు. 3666మందికి ఇప్పటివరకు పని కల్పించామని, మిగిలిన వారికి కూడా పనులు కల్పించాలన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా 18ఎకరాలున్న రైతులు దరఖాస్తు చేసుకున్నారని వారి సంఖ్యను పెంచాలన్నారు. ఉద్యానవన పంటలకు సంబంధించి పనులు చేయాలన్నారు. అనంతరం మోటచింతలపాళెం వద్ద జరుగుతున్న ఉపాదిహామీ పనులను పరిశీలించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. కూలీలతో మాట్లాడుతూ పనుల విషయంలో ఇబ్బందులేమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున పనులు చేసే సమయాలు కూలీలు ఎవరైనా ఎండబారిన పడితే తక్షణం వారికి ఉపశమనం కలిగించేలా ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందించి వెంటనే వైద్యపరిక్షలు చేయించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ప్రసన్నకుమారి, ఎపిఒ నాగరాజు, ఉపాదిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోండి



**నెల్లూరు, మే11 ప్రభాతవార్త-విద్య:** ప్రభత్వ నిభందనలకు విరుద్ధంగా వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎఐఎస్‌బి రాష్ట్ర అధ్యక్షులు వివిఎస్.చైతన్య డిమాండ్ చేశారు. గురువారం మేరకు వినతిపత్రాన్ని ఆయన ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్ కి అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతు వేసవిలో ఎటువంటి తరగతులు నిర్వహించకూడదు అనే నిభందన ఉన్నా జిల్లాతోపాటూ నగరంలోని ఆర్ఎన్ఆర్, వశిష ట,ఎస్ఆర్‌లతోపాటూ అనేక ప్రయివేట్, కార్పోరేట్ కళాశాలలు వాటిని అమలు చేయటంలోదన్నారు. ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్ధులు, మెరిట్ విద్యార్ధులకు క్లాసులు నిర్వహిస్తున్నామన్న సాగుతో విద్యార్ధులపై తీవ్ర ఒత్తిడిని పెడుతున్నారన్నారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్ధులకు విచ్చల విడిగా తరగతులు నిర్వహిస్తూ వారిని మనో వేదనకు గుర్తిచేస్తున్నారి ఆరోపించారు. వెంటనే ఆర్ఐఒ స్పందించి ఆయా కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుకలు రాఖీ, సోను, రాజీవ్, రంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, మే 11ప్రభాతవార్త :** జగనన్న కానీల్లో ఇళ్ల నిర్మాణాల విషయంలో చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని గృహ నిర్మాణ శాఖ ఈఈ నాగరాజు అన్నారు. కోవూరు మండలం నందలగుంట జగనన్న లేఅవుట్‌లో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. లబ్దిదారులు కూఆ ప్రభుత్వం ఇచ్చిన ఈ మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమరి, గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి డీఈ దయాకర్, ఏఈ వెంకటేశ్వర్లురెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

## జలజీవన్ మిషన్‌కు ప్రజల సహకారం



**కోవూరు, మే 11ప్రభాతవార్త :** గ్రామాల్లో చేపట్టే జలజీవన్ మిషన్ పథకానికి ప్రజల సహకారం తప్పనిసరి అని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్లఉ, కార్యదర్శులు, ఇంజనరింగ్ అసిస్టెంట్లతో ఈ పథకం అమలుపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రజలకు సురక్షితమైన నీరు అందించాలనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకం కింద చేపట్టే పనులుక సంబంధించి 10 శాతం ప్రజలు సహకరించాలన్నారు. దీని వలన పథకం అమలు పారదర్శకంగా ఉంటుందన్నారు. ప్రజలకు కూడా ఇది తమది అనే భావం కలుగుతుందన్నారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ కల్పన, ఏఈ వినయ్‌లు పలు సూచనలు చేశారు.

## నాడు చంద్రన్న భీమా అందరికీ..
## నేడేమో ఇంటి యజమానికి



**కోవూరు, మే 11ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో కుటుంబం మొత్తానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చంద్రన్న భీమా ద్వారా ధీమా కల్పిసేనత ప్రస్తుత ప్రభుత్వం కుటుంబంలో ఒక్కరికి మాత్రమే వైఎస్సార్ భీమా అందజేస్తూ ఈ పతకం యొక్క రూపురేఖలను మార్చివేశారని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సహజ మరణానికి చంద్రన్న భీమా ద్వారా రెండు లక్షలు ఇస్తుండగా ప్రస్తు ప్రభుత్వంలో ఒక లక్ష మాత్రమే ఇస్తున్నారన్నారు. గతంలో 15 రోజులకు పరిహారం ఇస్తే ప్రస్తుత ఏడాది గడిచినా పరిహారం ఇవ్వడం లేదన్నారు. గత ప్రభుత్వంలో మృతుల పిల్లలకు ఉపకార వేతనాలు ఇస్తుండగా ఈ ప్రభుత్వం దానికి కూడా సున్నా చుట్టిందన్నారు. ఈ పథకాన్ని గత రెండు సంవత్సరాల పాటు నిలిపివేయడం వలన కరోనా సమయంలో మృతిచెందిన వారికి పరిహారం అందలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గత ప్రభుత్వంలో అమలు చేస్తున్న చంద్రన్న భీమా మాదిరిగా ఈ పథకాన్ని కుటుంబ సభ్యులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మురళీకృష్ణారెడ్డి, విజయ్, మల్లికారున, వేణు, మహమ్మద్, రాంబాబు, శ్రీను తదితరులు ఉన్నారు.

## ఎస్‌టీ గురుకులంలో ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోండి

**రాపూరు, మే11ప్రభాతవార్త:** 2023..24 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎస్‌టీ గురుకల పాఠశాలలో ప్రవేశానికి ఈ నెల30వ తేదిలోపు ధరఖాస్తు చేసుకోవాలని రాపూరు ఎస్‌టీ గురుకులం ప్రిన్స్‌పాల్ క్రిష్టియానా జెమ్స్ గురువారం ఒక ప్రకటనలోతెలిపారు. తమ పాఠశాలలో 3వ తరగతికి సంబందించి ఎస్‌టీలకు 31, ఎస్‌సిలకు 5, బిసిలకు 2, ఓసిలకు 1 సీటు వున్నట్లు తెలిపారు. బ్యాక్‌లాగ్ సంబందించి 4వ తరగతిలో 36, 5వ తరగతిలో 33,6వ తరగతిలో 33, 7వ తరగతిలో4,8వ తరగతిలో 8, 9వ తరగతిలో 15 సీట్లు ఖాళీగా వున్నట్లు తెలిపారు. ఈ సీట్లను కేవలం ఎస్‌టీ బాలికలకుమాత్రమే కేటాయించినట్లు తెలిపారు. వీటి అన్నింటిని కూడా లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. మరిన్న వివరాలకు గురుకులంలో సంప్రదించాలని ఈ నెల 30 ధరఖాస్తులకు అఖరి రోజని తెలిపారు.

## ఘనంగా పూజలు



**కోవూరు, మే 11ప్రభాతవార్త :** సీతారామ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డిలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన స్వామివారి కరుణాకటాక్షాలను పొందారు. ఈ సందర్భంగా ధర్మకర్ల మండలి వీరిని ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నేతలు చిరంజీవి, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా కదలీ ఫలాల పూజలు

**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులచే సామూహికంగా కదలీ ఫలాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దువ్వూరు మస్తాన్‌రెడ్డి కుటుంబసభ్యులు వ్యవహరించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. పల్లకి సేవ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి



**కోవూరు, మే 11ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలోని జమ్మిపాలెం గ్రామంలో నిబంనలకు విరుద్ధంగా 30 అడుగుల పైబడి ఇసుకను అక్రమ రవానా ,చేస్తున్నా సంబంధిత శాఖ అధికారుల్లో ఎటువంటి స్పందన లేదని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ తెలిపారు. ఈ మేరకు గురువారం డిప్యూటీతహసీల్దార్ ఇలియాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి సరైన అనుమతులు లేకుండా జగనన్న కాలనీకి ఇసుక తోలుతున్నామని చెప్పి వందలాది ట్రాక్టర్లు అక్రమంగా రవాణా చేస్తున్నారన్నారు. ఇపనపటికైనా సంబందిత శాఖ అధికారులు అక్రమ రవాణాపై స్పందించాలని లేని పక్షంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్, జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, సిటీ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, షాజహాన్ ఉన్నారు.

## ప్రవేటు పాఠశాలో ఉచిత ప్రవేశాలు

**పొదలకూరు మే 11 ప్రభాతవార్త:** ప్రవేటు ఆన్ ఎయిడెడ్ పాఠశాలలో ఈ విదా య సంవత్సరానికి సంబందించి ఆయా పాఠశాలలో 25 శాతం మంది విద్యార్ధులకు ఒకటో తరగతిలోచేర్చుకునేందుకు ఉచితంగా అడ్మిషన్లు జరుగుతున్నాయని మండల విద్యాశాఖాధికారి మదుసూదన్ తెలిపారు. తొలివిడత ఇప్పటికే పూర్తి అయిందని రెండో విడత ధరఖాస్తులను అవకాశం ఉన్నందున అర్హులైన విద్యార్ధులను వారి తల్లిదండ్రులను వారికి సమీపంలోని పాఠశాలలో చేర్పించాలని అందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. విద్యాహక్కు చట్టం 2009 ని అనుసరించి ఉచిత నిర్బంద విద్యలో భాగంగాప్రభుత్వం ఈకార క్రమం చేపట్టిందని అన్నారు. అర్హత కలిగిన విద్యార్ధులు ఈనెల 15 వ తేది లోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామ వార్డు సచివాలయాలలో ఈ రిజిష్టేషన్‌ను ఉచితంగా చేస్తారని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## శ్రీ ఆరామమారుతి నిలయంలో
## హనుమజ్జయంతి మహోత్సవ వేడుకలు



**కలువాయి మే 11 ప్రభాతవార్త:** రామరామ...రఘురామ అనుపాడుతున్న హనుమా.... అంతభక్తి పరవశమా ఒకంట మమ్ము గనుమా అంటు శ్రీ ఆరామ మారుతి నిలయంలో భక్తులు పరశించి ఆలపిస్తున్న పాటలు అత్యంత మనోహరంగా ఉన్నాయి. కలువాయి మండలం కుల్లూరు గ్రామంలో శ్రీ ఆరామ మారుతి నిలయం నందు వెలసియున్న శ్రీ అభయాం జనేయ స్వామి సన్నిధి నందు నేడు హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆరామమారుతి నిలయం అధ్యక్షులు మాదాసు గంగాదరం తెలిపారు. స్దలం పురాణం కడప, పెంచలకోన మార్గంలో తూర్పు కనుమల మధ్య కుల్లూరు గ్రామానికి దక్షణాన "ఉద్యాన వనాలు పంటపొలాలు " మనోజ్ఞ ప్రకృతి ప్రశాంతది వ్యస్దలిలలో భక్తుల పాలిట కల్పతరువై శ్రీ అభయాంజనేయస్వామి వారు వేంచేసియున్నారు. 39 అడుగల శ్రీస్వామి వారి దివ్యమంగళమూర్తి కన్నుల పండుగగా ఈ ప్రదేశం నందు వెలుగోందుతుంది. చూపరులకు దివ్య అనుభూతిని కలిగిస్తుంది. స్వామి వారి విగ్రహం చుట్టు సువిశాలమైన ప్రాంగణంలో అతిధి గృహం, రకరకాలపూల మొక్కలు స్వామి వారి కైంకర్యానికి పూశాయి అన్న విధంగా ఉన్నాయి. వీటితోపాటు ప్రత్యేకంగా విద్యుత్ దీపాల అలంకరణ విశేష ఆకర్షణగా నిలుస్తోంది. ఈ ప్రాంతానికి చెందిన మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం ఆంజనేయస్వామి కి విశేష భక్తులు అవడంతో శ్రీ ఆంజనేయస్వామి మాలాధారణలు తన చిరకాల కోరికగా స్వామి వారి ఆలయాన్ని ఏర్పాటు చేసేందుకు కంకణం దాల్చారు. తిరుమల తిరుపతి దేవస్దానం వారి ఆర్దిక సహాయంతో నిర్మాణం చేశారు .ప్రతి ఏటా పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా వేలాది మంది భక్తులకు అభయాంజనేయస్వామి సన్నిధానం నందు అన్నదాన కార్యక్రమాలతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డాక్టర్ కనకాల వెంకటేష్, డాక్టర్ శిల్పా, మాదాస్ యజ్ఞపవన్ దంపతులచే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈనెల 14న హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వారి సన్నిధానంలో జరగవల్సిన పూజా కైంకర్యాలు అన్నదాన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లను క్షేత్రస్దాయిలో మాజీ ఎంఎల్‌సి మాదాస్ గంగాదరం, గ్రామ దత్తత స్వీకరిణి నళిని గంగాధరంలు పర్యవేక్షిస్తున్నారు. దూర ప్రాంతాల నుండి ఎందరో భక్తులు జిల్లా స్దాయిలో అధికారులు, రాష్ట్ర స్దాయిలో ప్రజా ప్రతినిదులు ఈగ్రామానికి వచ్చి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.

## రుద్రకోట క్వారీలో అక్రమ గ్రావెల్ మాఫియా జెసిబిని అడ్డుకున్న టిడిపి నేతలు



**కావలి మే 11 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం రుద్రకోట హైవే దగ్గరలోని క్వారీలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తరలింపును గురువారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో టిడిపి నేతలు మూకుమ్మడిగా వెళ్లి అడ్డుకున్నారు. క్వారీలో గ్రావెల్ ఎత్తుతున్న జెసిబిని చుట్టుముట్టారు. గందరగోళం సృష్టించారు. ఈ గ్రావెల్ అక్రమ మాఫియా భాగోతంపై స్థానికులకు మాలేపాటి అవగాహన కల్పించారు. ఈ క్వారీలో సాగుతున్న అక్రమ గ్రావెల్ తరలింపుపై టిడిపి శ్రేణులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా మాలేపాటి రెచ్చిపోతూ మాట్లాడారు. గ్రావెల్ మాఫియా నేతలను వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో మైనింగ్‌శాఖ ఉందా లేదా అన్న అనుమానాలు వెల్లువెత్తుతున్నాయన్నారు. గ్రావెల్ తరలింపుకు ఏ మేరకు ప్రభుత్వానికి సీనరీ కట్టారో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అనుమతి తీసుకున్నా 5 అడుగులకు మించి లోతుకు గ్రావెల్ తీయకూడదన్న నిబంధనలు ఉన్నాయన్నారు. నిబంధనలు తుంగలో తొక్కి వైసిపి నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా వందఅడుగుల లోతులో గ్రావెల్ తవ్వుతున్నారన్నారు. ఇంత దారుణం ఏమిటన్నారు. ఎవరెవరికి ముడుపులు వెళుతున్నాయో యథేచ్ఛ అక్రమ గ్రావెల్ అద్దం పడుతుందన్నారు. ఇంతటి అవనీతికి పాల్పడుతున్న వైసిపి నేతలకు సిగ్గుందా అంటూ మాలేపాటి దుయ్యబట్టారు. శుక్రవారం కావలికి వస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ గ్రావెల్ మాఫియా నిందుతులను బయటపెట్టే సత్తా ఉందా అంటూ మాలేపాటి సవాల్ విసిరారు. అక్రమ గ్రావెల్ తరలింపుతో కావలి నియోజకవర్గంలో కోట్లాదిరూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందన్నారు. జెసిబిని అడ్డుకుని టిడిపి నేతలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. సైకో పోవాలి... సైకిల్ రావాలి... సిఎం డౌన్‌డౌన్, గ్రావెల్ మాఫియాను కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు.

